జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
సోమవారం 1-7-2024
పేజీలు :8



## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**ఖమ్మం టౌన్, జూలై 1 ప్రజా జ్యోతి:** ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 17 ఫిర్యాదులు రాగా వాటినన్నిటిని త్వరగా పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. జరిగినది. ఇంతకుముందు ప్రజావాణిలో వచ్చిన అన్ని ఫిర్యాదులు పరిష్కారం అయ్యా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఫిర్యాదులు పరిష్కారం కానివి ఉంటే త్వరగా వాటిని పరిష్కరించాలని సూచించారు.




## నేడు మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

- సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువల సందర్శన
- పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష

**కూసుమంచి జులై 1 ప్రజా జ్యోతి :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ జిల్లా తోడేళ్లగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువను పరిశీలిస్తారని పేర్కొన్నారు. 10 గంటలకు ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం చేరుకొని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ ఆకేరు జలధారను సందర్శిస్తారని తెలిపారు. 11 గంటలకు దమ్మాయిగూడెంలో సొరంగ ప్రవేశ భాగాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. 11:30 గంటలకు బీరోలు కెనాల్ సొరంగ ఆడిట్ ను పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి మండలం పోచారం కెనాల్ సొరంగ నిష్క్రమణ భాగాన్ని, మధ్యాహ్నం 1:30 గంటలకు నర్సింహులగూడెం గ్రావిటీ కెనాల్ ను పరిశీలిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి కూసుమంచి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, నియోజకవర్గంలోని మండల అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.





## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, జూలై 1 ప్రజా జ్యోతి** యండపల్లి సత్యం ఇంట్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం మరియు తేనేటి విందుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎంపీపీ భూక్యా గౌరీ ,జడ్పిటిసి మాలోత్ ప్రియాంక,గుత్తా వెంకటేశ్వర్లు గారు,మల్లిదు జగన్,తుపాకుల ఎలగొండ స్వామి,చోటే బాబా,తాతా రఘురాం,దిరిషల చిన్న వెంకటేశ్వర్లు,బోయినపల్లి లక్ష్మణ్, చెరుకూరి ముత్తయ్య, పూర్ణ,మాదంశెట్టి హనుమంతరావు,యండపల్లి జగన్,వంకాయలపాటి వేణు, యువజన నాయకులు యండపల్లి వెంకటేశ్, సంపత్, సాయి పాల్గొన్నారు.

## మధిరలో ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం

- ఉపముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు బట్టి విక్రమార్క
- నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం
- మహిళల కోసం ఇందిరా డైరీ ఏర్పాటు చేస్తాం
- యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇస్తాం



**మధిర జూలై 1 ప్రజా జ్యోతి:** మధిరలో ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు సోమవారం మధిర పట్నంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిరలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా అన్నారు మధిరకు త్వరలో ఐటి హబ్ తీసుకువస్తున్నాం అని ఐటీ హబ్ ఏర్పాటుకు కావలసిన భూమిని గుర్తించడం జరిగింది అని పేర్కొన్నారు అలాగే పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేసేందుకు మధిర మండలం ఎండవల్లి గుట్ట వద్ద ఎంఎస్ఎమ్ఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కూడా త్వరలో శంకుస్థాపన

మిగతా 7లో



# గనుల వేలంపై పోరుబాట

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియపై కార్మిక సంఘాలు పోరుబాట పట్టాయి. ప్రైవేట్‌కు కట్టబెడితే దాదాపు 40వేల మంది కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం పొంచి ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధభేరి మోగిస్తున్నాయి. గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ, మరో జాతీయ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయూసీ ఇప్పటివరకు తమ వైఖరిని తెలియజేయకపోగా, మిగతా సంఘాలు ఉద్యమానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించిన టీబీజీకేఎస్, బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతుతో నేటి నుంచే పోరాడనున్నాయి. సోమవారం నుంచి గనులపై దశలవారీగా నిరసనలు తెలుపుతామని, 9న ఖనిలో మహాధర్నాకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటున్నారని యూనియన్ పేర్కొంది.

8లో

# కాచి చల్లార్చిన నీటినే త్రాగాలి

**స్టాప్ డయేరియా కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి సూచన**

**బోనకల్, జూలై01, ప్రజాజ్యోతి:** కాచి చల్లార్చిన నీటినే తాగాలని మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యురాలు వేముల స్రవంతి సూచించారు. జూలై 1వతేదీ నుంచి ఆగస్టు 31వతేదీ వరకు రెండు నెలలపాటు స్టాప్ డయేరియా పేరుతో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు మండల వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు,వర్షాకాలంలో ప్రజలు డయేరియా బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోమవారం స్టాప్ డయేరియా కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఓ ఆర్ ఎస్-జింక్ కార్నర్ ఏర్పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్ చే ప్యాకెట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టరు స్రవంతి మాట్లాడుతూ తాగు నీరు కలుషితమైతే ప్రజలు డయేరియా బారినపడే అవకాశమున్నందున గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు కలుషితం కాకుండా చూసోవాలని అన్నారు. గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాం కులను శుద్ధి చేయించాలన్నారు. సురక్షిత తాగునీటిని తీసుకోవడంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, కాచి



చల్లార్చిన నీరు తాగాలని, నిల్వ ఉన్న ఆహారం తీసుకోకుండా ఎప్పటికపుడు సిద్ధ పరచిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, బయట కొనుగోలు చేసిన కూరగాయలు, మాంసం శుభ్రంగా మంచి నీట తో కడిగిన తర్వాతే వాడుకోవాలని మాంసం పూర్తిగా ఉడకనివ్వాలని అన్నారు.బయట తయారు చేయబడే ఆహారంను తీసుకోకూడదు అని వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో లో సిహెచ్ఓ పి శ్రీనివాసరావు, ఫార్మసిస్ట్ రాధలత, స్టాఫ్ నర్స్ రమాదేవి ల్యాబ్ టెక్నీషియన్స్ అజార్,యాకోబ్ పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్లాసులు జయప్రదం చేయండి

**పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**మధిర జూలై 1 ప్రజా జ్యోతి :** సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జులై 13 14 15 తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన్ తెలియజేశారు. జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదం కోసం స్థానిక బోడేపూడి భవన్ నందు పార్టీ పట్టణ మండల కమిటీలో సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు శీలం నరసింహారావు మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు మండవ పనింద్ర కుమారి మరియు సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు హాజరయ్యారు క్లాసులో జయప్రదం కోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో దేశ సమైక్యత సమగ్రతలతో పాటు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రజా సమస్యలపై రైతాంగ సమస్యలపై కార్మికుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన సుమారుగా 400 మంది సిపియం కార్యకర్తలు శిక్షణ పొందనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



# ఎమ్మార్పీఎస్ ముత్తారం గ్రామ కమిటీ ఎన్నిక

**ఖమ్మం టౌన్, జూలై 1 ప్రజా జ్యోతి:** ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళ క్షేత్రంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం మరియు డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొట్టే సుధాకర్ , గుమ్మడి కనకరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐకమత్యంతో ఉద్యమానికి సిద్ధం కావాలని వర్గీకరణ వ్యతిరేకంగా మాలల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గుంతెటి పిలుపునిచ్చారు . గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిన ఎస్సీ లను వర్గీకరించాలని మంద కృష్ణ చేస్తున్న పోరాటం సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని పల్లా అన్నారు . గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ మాలలు ఐక్యమై ఎస్సీల రిజర్వేషన్ల పెంపుకై ఉద్యమించాలని ఐక్య ఉద్యమాలకు మాలలు నాయకత్వం వహించాల్సిన అవసరం ఆసన్నమైందని లింగాల అన్నారు. అనంతరం డాక్టర్స్ డే వేడుకల సందర్భంగా ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ జగదీష్ ప్రభుత్వ , హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ దామల్ల వెంకట్ , డాక్టర్ తెనాలి సురేష్, డాక్టర్ పవన్ , డాక్టర్ మెట్టు సుందర్రావు , డాక్టర్ మెట్టు శ్రీదేవి, సామాజిక సేవకుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావులను శాలువాతో ఘనంగా



సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మోటపోతుల బాబురావు మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు, కొరివి దయానంద్, ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు, కోశాధికారి ఎజ్జు ఏలియా, పట్టణ అధ్యక్షులు తురక నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొప్పుల నరసింహారావు, పేరం మల్లయ్య, తలారి రాధాకృష్ణ , ఎర్ర గంగాధర్, కుమ్మరి వీరబాబు, గాదిరి బాబు , కొప్పుల రామారావు , కర్నే రాములు, కందుల చిన్నప్ప, నామ ఏసురత్నం, పిల్లి సురేందర్, సోమందుల రాములు , బి రమేష్ , పెరమాలపల్లి భాస్కర్, తెలగ మల్ల కాశయ్య , బట్ట పోతుల ప్రకాశం , భైరం ప్రసాద్ , పాగా యోనా , మహిళా ప్రతినిధులు జక్కం స్వాతి, కాశీ మల్ల భవాని , బండ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు దినోత్సవ సందర్భంగా డాక్టర్ రాంబాబుకి సన్మానం



**మధిర జూలై 1 ప్రజా జ్యోతి :** వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబుని ఘనంగా సన్మానించారు మధిర పరిసర ప్రాంతాల్లో మంచి వైద్యునిగా గుర్తింపు పొంది ఎంతోమంది పేద అభాగ్యులకు ఎన్నో విధాలుగా సహాయపడుతూ నిత్యం తన వంతు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, మధిర పరిసర ప్రాంతంలో ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని స్థానిక ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే డాక్టర్ కోట రాంబాబు సేవలను గుర్తించిన నాయకులు ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్, కోటా లోకేష్ బొబ్బిళ్ళ పార్టీ బాబూరావు, మేకల రమేష్ అనూష్, అక్కులరావు, కమలాకర్, చిలకా నాగరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న

**మన తెలంగాణ ఆర్సి ఇంచార్జ్ నాళ్ల శ్రీనివాస రావు**

**మధిర జూలై 1 ప్రజా జ్యోతి :** అన్ని దానాల్లో కల అన్నదానం గొప్పదని మన తెలంగాణ పత్రిక ఆర్సి ఇంచార్జ్ యోగా గురువు వాణి ట్రేడర్స్ అధినేత నాళ్ళ శ్రీనివాసరావు పేర్కొన్నారు సోమవారం ఆయన వివాహ వార్షికోత్సవం సందర్భంగా మధిర లో వేంచేసి ఉన్న చిన్న కాశి అని పిలవబడు శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయం వద్ద శివాలయం పూజారి రాయప్రోలు సత్యనారాయణ శర్మ వారి పెళ్లిరోజు సందర్భంగా , శాఖమూడి బ్రహ్మయ్య శివాలయంలో దాతలు ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నాళ్ళ శ్రీనివాసరావు, రాయప్రోలు సత్యనారాయణ శర్మ, శాఖమూడి బ్రహ్మయ్య, రాయప్రోలు శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు. పేదలకు అన్నదాన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాళ్ళ శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ళ కృష్ణ, మాజీ శివాలయం చైర్మన్ పాటి బండ్ల సత్యంబాబు, పబ్బతి రమేష్, మైనీడి జగన్ మోహన్ రావు సముద్రాల పాపారావు , దేవాలయ నిర్వాహకులు రాధ తదితరులు పాల్గొన్నారు





## వన మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి....ఎంఎల్ఏ.

**సత్తుపల్లి జూలై 01 ప్రజా జ్యోతి ఆర్. సి:** ఈనెల 3వ తేదీన బుధవారం జరిగే వనమహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండా సురేఖ హాజరవుతారని, ఈ వనమహోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, అటవీ అధికారులు, పోలీసులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, మున్సిపల్ శాఖ ,అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉదయం 09:30 మంత్రులు వచ్చి మన మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయనీలకు గ్రామస్తుల వీడ్కోలు



**సత్తుపల్లి, జులై 1 :( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో గత దశాబ్ద కాలం నుండి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ సోమవారం బదిలీ పై వెళుతున్న ప్రధానోపాధ్యాయిని సరిత ఉపాధ్యాయిని నాగమణిలకు విద్యార్థులతో పాటు గ్రామ ప్రజలు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఇరువురికి పూలగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి తమ గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్న ఇరువురు తమలో ఒకరిలా కలిసిపోయి తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించారని, ఇప్పుడు బదిలీపై వెళ్లడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. బదిలీపై వెళ్లిన ప్రాంతంలో ఇదేవిధంగా సేవలందించి మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## శ్రీ నారాయణ ఆణి ముత్యాలు ను అభినందించిన ఎమ్మెల్యే

### స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన.







**సత్తుపల్లి జూలై 01 ప్రజా జ్యోతి ఆర్,సి :** శ్రీ నారాయణ జూనియర్ కళాశాల లో ఇటీవల ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం బెటర్మెంట్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఎంపీసీ గ్రూప్ నందు నల్లాన్ చక్రవర్తులు శ్రీ సఖి వరుణ్ 470/468 స్టేట్ మొదట ర్యాంకు సాధించగా, ఆకాష్ గోవర్ధన్ 470/467 అజయ్ కుమార్ లు స్టేట్ రెండవ ర్యాంకు లు కైవసం చేసుకోవడంతో విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలకు వెళ్లి ఘనంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ర్యాంకులు సాధించడం, గొప్ప విషయమని దీనికి అధ్యాపకుల కృషి ఎంతగానో ఉన్నదని, పట్టుదల, కృషి ఉంటే ఎలాంటి దానినైనా సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు ప్రలోభం కావద్దని, విద్యార్థులు తల్లిదండ్రులు ,అధ్యాపకుల సలహాలు తీసుకొని మంచిగా చదువుకొని సమాజానికి ,కళాశాలకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తేవాలని భవిష్యత్తులో మంచిగా స్థిరపడేందుకు చదువు దోహద పడుతుందని, చదువు విషయంలో అశ్రద్ధ చేయొద్దని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండాలని, ప్రతి విద్యార్థి ఒక గోల్ నిర్ణయించుకొని ముందుకు సాగాలని అన్నారు. ఇలాంటి ర్యాంకులు ఇంకా ముందు ముందు రావాలని దీని వలన కళాశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు వస్తుంది అన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాల యాజమాన్యం, చైర్మన్ నల్లాని చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు, కళాశాల డైరెక్టర్ వనమారెడ్డి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే దంపతులను, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణిని శాలువాలతో బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తురకగూడెంలో శిథిలావస్థకు చేరిన దళితుల ఇల్లులు.

- చెయ్యెత్తి నిలబడితే డాబా అందుతుంది.
- వర్షం వస్తే చాలు సట్లు ,సరవలు పెట్టాల్సిందే.
- మొదటి విడతలో ఇళ్ల కోసం దళితుల ఎదురు చూపు.
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తమ బాధను వ్యక్తం చేస్తూ వేడుకోలు.







**కూసుమంచి జూలై01 ప్రజా జ్యోతి :** పేదోడికి సొంత ఇళ్లు ఒక కల. ఇల్లు కట్టుకోవడం కోసం తన జీవితాంతం అహర్నిశలు కష్టపడిన ఇల్లు కట్టుకోలేక సొంత ఇల్లు కలగానే మిగిలిపోతుంది. కొందరు అప్పులు చేసి అయినా కట్టుకోవాలి అనుకుంటారు. కొంత మందికి ప్రభుత్వాలు ఇల్లు కట్టించి ఇచ్చి సొంతింటి కలను నిజం చేస్తాయి.కానీ సొంత ఇల్లు ఉండి కూడా అవస్థలు పడుతున్న పేదలు ఉన్నారు. వారే కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో దళిత కాలని వాసులు. వారికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లులు కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇల్లుల నిర్మాణ సమయంలో అప్పటి గుత్తేదారు కాసులకు కక్కుర్తి పడి సరైన నాణ్యత లేకుండానే, కనీసం బెస్ మట్టం ఎత్తు , లోపలో సన్నసైడ్ ,ఇంటికి ప్లాస్టింగ్ లేకుండానే కట్టించి పేదలకు కట్టబెట్టారు. పట్టుమని 30 ఏళ్లు కూడా దాటకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి.. ఇప్పుడు ఆ ఇళ్లలో ఉంటున్న ఆ దళితుల పరిస్థితి చెప్పితే గుండె తరుక్కపోతుంది. శిథిలావస్థకు చేరిన ఇళ్ళల్లో ఉంటున్న వారు బిక్కు బిక్కు మంటూ ఇంట్లో ఉండాల్సిన పరిస్థితి. ఇప్పుడు ఇళ్ళల్లో స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి. ఎప్పుడు మీద పడతాయో తెలియక రాత్రులు నిద్రపోవాలంటే భయం వేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక వర్షాకాలం వచ్చిందంటే ఇల్లు కురుస్తున్నాయి. కురుస్తున్న వర్షపు నీటిని పట్టడం కోసం సరవలు , సట్లు పెట్టాల్సిన పరిస్థితి . మనిషి నిలబడి చెయ్యెత్తితే స్లాబ్ అందుతుంది. ఎప్పుడు గోడలు ,స్లాబ్ కులుతాయో తెలియక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకు సాగిస్తున్నారు. దళిత కాలని వాసులు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చే ఇందిరమ్మ ఇళ్ళకు మొదటి విడతలోనే ఈ దళితులకు అందరికీ ఇళ్లులు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ వేడుకుంటున్నారు. తమ బాధను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి అధికారులు తీసుకెళ్ళేలా ఒకసారి ఇళ్లను సందర్శించాలని కోరుతున్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, జూలై 1 ప్రజాజ్యోతి:** వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రఘునాధపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమీక్షలో మంత్రి రెవిన్యూ, విద్యుత్, వ్యవసాయం, విద్య, పంచాయతీ రాజ్, వైద్యం, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, స్త్రీ-శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ, పశు సంవర్ధక, ఎక్సైజ్, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ధరణిలో 250 పెండింగ్ ఫైళ్లు ఉన్నట్లు, వారంలోగా అన్ని ఫైళ్లను పరిష్కరించాలన్నారు. పోడు భూముల సమస్యలు రెవిన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. మండలంలో ఎన్ని ఇండ్ల పట్టాలు ఇచ్చినది, ఎంతమంది ఇండ్లు కట్టుకున్నది, ఎంతమంది ఇతరులకు అమ్మినది పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ కు సంబంధించి స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ అప్ గ్రేడ్ చర్యలు చేపట్టి, విద్యుత్ సరఫరా నాణ్యతతో చేయాలన్నారు. మండలంలో అవసరమైన బిటి రోడ్లు, ప్రస్తుత మున్న బిటి రోడ్ల రేనివల్ పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్ని డొంక రోడ్లు అడుగుతున్నారు, నిర్మాణానికి ఎంత ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మొక్కలు నాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, విస్తరణ తొలగించాల్సి రావడం, విద్యుత్ తీగల క్రింద నాటడం, తొలగించాల్సిన పరిస్థితిని నివారించాలన్నారు. మండలంలో విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా వున్నట్లు, లాభదాయక వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వెదజల్లే పద్ధతిని రైతులు పాటించేలా చూడాలన్నారు. పామాయిల్ పెంపకాన్ని ప్రోత్సహించాలని, మొక్కలు వేసుకున్న వారికి సబ్సిడీ వెంటనే అందజేయాలని అన్నారు. కూరగాయలు పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. కూరగాయల మార్కెటింగ్ కు ఏసీ వాహనాలు అందజేయాడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో రూ. 55 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణ లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మండలంలో 51 పాఠశాలలు ఉన్నట్లు, 3101 మంది విద్యార్థులు ఉండగా, పాఠ్యపుస్తకాలు, ఒక జత యూనిఫామ్ అందజేసినట్లు తెలిపారు. మరో యూనిఫామ్ జత త్వరితగతిన అందజేయాలన్నారు. స్వంత అంగన్వాడీలకు భవనాల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు చేయాలన్నారు. అన్ని అంగన్వాడీలకు మిషన్ భగీరథ నీరు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని మంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహారీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు, దీనిపై న8నివేదిక సమర్పించాలన్నారు. 4 లేన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, మీడియన్లలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లోని ఓహెచ్ఎస్ఆర్ లకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందేలా చూడాలని, క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేయాలని ఆయన తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎక్సెల్లెన్సీ నిర్మాణంలో వేగం పెంచాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పశువులకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని, పశు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పథకం క్రింద ఎన్ని యూనిట్లు ఇచ్చినది, ఆ యూనిట్లతో గొర్రెలు ఎంత పెరిగింది నివేదిక సమర్పించాలన్నారు. శాఖలు చేపట్టుతున్న పనులు, పనుల పురోగతి, ఎంతకాలంలో పనులు పూర్తయ్యేది సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రఘునాథపాలెం ఎంపిపి భూక్యా గౌరీ, జెడ్పిటిసి మాలోతు ప్రియాంక, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ రాధిక, సిడిపిఓ కవిత, వైద్యాధికారి డా. బాలకృష్ణ, ఐటిడిఏ డిఇ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్ వీల్స్ తో రోడ్డెక్కితే ట్రాక్టర్ సీజ్

**ట్రాక్టర్ యజమానులకు హెచ్చరిక**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**ఎస్ ఐ ఎస్ కే షాకీర్**



**కల్లూరు జూలై 01(ప్రజా జ్యోతి) :** మండలంలో ట్రాక్టర్ యజమానులు ఎవరైనా ఫుల్ వీల్సులతో తారు రోడ్డు ఎక్కి వాహనాలు నడిపినట్లయితే అట్టి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై ఎస్కే షాకీర్ అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న తరుణం నందు దమ్ములు చేయడానికి ఉపయోగించే ట్రాక్టర్ దమ్ము చక్రాలతో పనిచేస్తుంటారు. ఎవరైతే దమ్ములు చేస్తున్నారో ఫుల్ వీల్స్ తీసుకు వెళ్లేటప్పుడు ఇంటిదగ్గర ట్రాక్టర్ల మీద తీసుకొని వెళ్లి పని ప్రదేశంలో దించుకోవాలని ఆయన తెలియజేసినారు. ఫుల్ వీల్స్ చక్రాలను తారు రోడ్లపై నడపవద్దని ఆయన అన్నారు.ప్రభుత్వం కోట్లాది రూపాయలతో తారు రోడ్లను ఏర్పాటు చేశారు అని వాటిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందిని అన్నారు.ఫుల్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లను పాడు చేయటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఎవరైతే ఫుల్ వీల్స్ ట్రాక్టర్ల ద్వారా రోడ్లను పాడు చేస్తారో అట్టి నేరం వారి మీద కూడా వర్తిస్తుందని అన్నారు.ట్రాక్టర్ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని,ట్రాక్టర్ కు ఇన్సూరెన్స్ ఉండాలని,ట్రాక్టర్ నడిపేటప్పుడు ఎటువంటి సౌండ్ బాక్సులు ఉపయోగించకుండా వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రోడ్లను పాడు చేస్తే ఆర్ అండ్ బి యాక్ట్ ప్రకారం సీజ్ చేయటం,రెండు రెట్లు జరిమానాలు విధించడం, పోలీసు వారి చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ వర్షాకాలం సీజన్ అయిపోయే వరకు ఎవరు రోడ్లను పాడు చేయకుండా దమ్ము చక్రాలను రోడ్లపై తీసుకురాకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఆదేశాలు నిర్లక్ష్యం చేసి పట్టించుకోకుండా ఉన్నట్లయితే వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజల రక్షణ దృష్టిలో పెట్టుకొని ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు సహకరించాలని ఆయన కోరినారు.

# కరెంటు కష్టాలు తీర్చేది ఎన్నడో

**శాంతినగర్ నివాసుల ఆవేదన**

**మాజీ వార్డ్ సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు.**



**కల్లూరు జూలై 01(ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామపంచాయతీలో శాంతినగర్ నందు చిన్న వానొచ్చిన కరెంటు పోతుందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవట్లేదు అని మాజీ వార్డు కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం శాంతినగర్ నివాసులు మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,మాతిపోగు రాము,మోదు రమేష్,మాతిపోగు లక్ష్మణ్ మాట్లాడుతూ గాలిదమ్ములు వచ్చినప్పుడు కరెంట్ వైర్లు కలిసిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.పెరిగిన కొమ్మలు నరకమని ఎన్నిసార్లు చెప్పినా ఇంతవరకు అధికారులు నిర్లక్ష్యం వీడ లేదని తెలిపారు. ఒక సందర్భంలో కరెంటు తీగ తెగి కింద పడిందని ఆ సమయంలో ఎవరూ అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు.ఇలాంటి పరిస్థితులలో అధికారులు నిర్లక్ష్యం వీడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంటనే చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అద్దంకి అనిల్,మోదుగ సతీష్ బాబు,ఆదూరి కిరణ్,గుండ్ర శ్యామ్,గొల్లమందల శివయ్య,శివాజీ,వేల్పుల అశోక్ పలువురు పాల్గొన్నారు.

# డిటిడిసి కొరియర్ వాహనం నుండి పార్సిల్ మిస్సింగ్

**కొణిజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**వైరా/ కొణిజర్ల, జులై 01 ( ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పల్లిపాడు కొనిజర్ల మధ్య డిటిడిసి కొరియర్ వాహనం నుండి పార్సిల్ మిస్ అయిందని తలసిల వెంకటేశ్వరరావు కొనిజర్ల పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు. గత నెల 27వ తారీఖున వైరా నుండి ఖమ్మం వెళుతున్న డిటిడిసి కొరియర్ వాహనం నుండి వైరాకు చెందిన పార్సెల్ కట్ట కొనిజర్ల తనికెళ్ళ సమీపంలో డిటిడిసి వాహనం నుండి పడిపోయింది. డ్రైవింగ్ చేసుకుంటూ ఖమ్మం వెళ్లినా డ్రైవర్ బొడ్డు ప్రసాద్ పార్శిలలో చూసుకోవడంతో అందులో నుండి ఒక పార్సెల్ పార్సిల్ బ్యాగు మిస్ అయిందని గుర్తించారు. దీంతో కొనిజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# స్వర్గీయ బొల్లంపల్లి లక్ష్మి చిత్రపటానికి నివాళు లర్పించిన ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కూసుమంచి జులై 1 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలంలోని గురవాయిగూడెం గ్రామానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి అన్న బొల్లంపల్లి వెంకట్ రెడ్డి సతీమణి శ్రీమతి లక్ష్మి దశదిన కర్మ కర్మ కార్యక్రమానికి హాజరై లక్ష్మి చిత్రపటానికి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి గారు ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, పోటు లెనిన్ కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ గట్టుసింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం, కొండ మైపాల్, జనార్ధన్ గౌడ్, మంచా నాయక్ తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.





## టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో వన మహోత్సవం

**వైరా, జులై 01 ( ప్రజా జ్యోతి ):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో వన మహోత్సవం సందర్భంగా వైరా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జైపాల్, కమిషనర్ వేణు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. అడవులలో చెట్లను పెంచడం వలన అవి సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. వన మహోత్సవం సందర్భంగా ప్రతిరోజు ప్రభుత్వ పాఠశాలలు రహదారుల వెంట ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం సందర్భంగా హరితహారం కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని కలిసిన గోపిగౌడ్, రేగళ్ళ శ్రీను..

**తల్లాడ, జూలై 1 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను రసమయి కళాకారుల సంఘం అధ్యక్షులు రావుల గోపిగౌడ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగళ్ల శ్రీనువాసరావు కలిశారు. సోమవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు ఆయనతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి





ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి, జూలై 1 ప్రజా జ్యోతి:** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల నుండి బోడ సక్రియా, తనకు పుట్టకోట గ్రామంలో సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి ఉన్నట్టు, పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ ని అదనపు కలెక్టర్ చర్యలకై ఆదేశించారు. పెనుబల్లి మండలం చౌడవరం నుండి గుర్రం వెంకటేశ్వర రావు, తనకు వినికిడి లోపం ఉన్నట్లు, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వలేదని, విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపగా, జిల్లా విద్యాధికారిని తగుచర్యకై ఆదేశించారు. కారేపల్లి గ్రామం, సింగరేణి మండలం నుండి అలగడి పద్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇనాం భూమి కబ్జాకు గురయినట్లు, తిరిగి తమకు ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవోను విచారించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక బ్యాంకు కాలని, ఖానాపురం హవెలి నుండి సామినేని వెంకటేశ్వర్లు, తన కుమార్తె కు ఆధార్ కార్డ్ కొరకు అప్లై చేసినట్లు, ఆధార్ అప్రూవ్ కానట్లు తెలుపగా, తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి ముదిగుండ్ల నాగ అనిల్ కుమార్, తాను మూగ, చెవిటి వాడినని, డిగ్రీ చదివానని, ఉపాధి కోసం ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిని తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. వైరా, హనుమాన్ బజార్ నుండి డి. నరసింహా రావు, తన కుమారునికి బిసి సంక్షేమ హాస్టల్ లో సీటు కొరకు కోరగా, జిల్లా బిసి సంక్షేమ అధికారిణిని తగుచర్యకై ఆదేశించారు. సింగరేణి మండలం, గ్రామం నుండి కొమ్ము ఉపేంద్రయ్య, తనకు 2020-21లో ఎస్సి యాక్షన్ ప్లాన్ క్రింద మంజూరయిన ఋణానికి సబ్సిడీ విడుదలకు కొరగా, ఇడి ఎస్సి కార్పొరేషన్ కి తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి డి. సంధ్య డబుల్ బెడ్ రూం మంజూరుకు కోరగా, తహశీల్దార్ కి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలు అత్యంత కఠినతరం అప్రమత్తంగా ఉండాలి..

### తల్లాడ ఎస్సై బి. కొండలరావు సూచన..



**తల్లాడ, జూలై 1 (ప్రజా జ్యోతి న్యూస్):** దేశవ్యాప్తంగా జూలై 1 నుండి పోలీస్ శాఖలో నూతన చట్టాలు అమలైతున్నాయని, వీటిపట్ల నేరగాళ్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు సూచించారు. సోమవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఐపిసి, సిఆర్పీసీ, ఐఈఏ చట్టాలు ఉండేవని, వాటి స్థానంలో మరో మూడు కొత్త చట్టాలు వచ్చినట్లు వెల్లడించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ), ఈ మూడు అమల్లోకి వచ్చాయన్నారు. ఈ చట్టాలతో బాధితులకు సత్వర న్యాయంతో పాటు దర్యాప్తు చేసే అధికారి పై మరింత బాధ్యతను పెంచారు. అన్ని నేరాల్లో శిక్షలు పెంచినట్లు వెల్లడించారు. 33 నేరాల్లో గతంలో కంటే పెంచారని, 83 నేరాల్లో జరిమానా పెంచినట్లు వివరించారు. 23 నేరాల్లో కనీస శిక్ష అమలు చేస్తున్నట్లు తెలిపారు. సాక్షులు, నిపుణులు, నేరస్థులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు నందు హాజరు కావచ్చునన్నారు. ప్రస్తుతం శిక్షలు కఠినంగా ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకసారి నేరం చేసిన వ్యక్తి మరోసారి అదే నేరం చేస్తే ఆ వ్యక్తిపై కఠినంగా శిక్షలు ఉంటాయన్నారు. జిల్లాలో నూతన చట్టాల పట్ల శిక్షణ ఇచ్చిన తల్లాడ ఎస్సై.. ఈ నూతన చట్టాల పట్ల గత నెల రోజుల నుండి ఖమ్మం సిపి ఆధ్వర్యంలో జిల్లాలో మూడు చోట్ల జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది అందరికీ ముందుగానే తల్లాడ ఎస్ఐ శిక్షణ అందించారు.

# ఘనంగా గంగమ్మ తల్లి దర్వాజా ప్రతిష్ట కార్యక్రమం

**కారేపల్లిజూలై 01 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కరేపల్లిలో సుబ్బయ్య కుంట చెరువు ప్రాంగణంలోని గంగమ్మ తల్లి ఆలయంలో ద్వారబంధ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. యాదవుల ఆరాధ్య దైవం(గ్రామ దేవత)గా భావించే గంగమ్మ తల్లి గుడిలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ద్వార బంధ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో మామిడి తోరణాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో పూజలు జరుపగా పీటలపై ఇమ్మడి తిరుపతిరావు ఎంపీటీసీ రమాదేవి దంపతులు కూర్చుని ఆ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ద్వారా బంధం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని, ఆ తల్లిని వేడుకున్నారు .కొలిచిన వారికి కొంగుబంగారమైన ఆ గంగమ్మ తల్లి ప్రతిష్ట వేడుకలో యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని, పాడిపంటలు సమృద్ధిగా పండి, పిల్లా పాపలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను నాయక్, దేగల ఉపేందర్, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రైడ్ ఇండియా అవార్డులు

**ఉత్తమ సేవలందించిన వైద్యులకు డా.బి.సి.రాయ్ నేషనల్ అవార్డు**

**ముఖ్య అతిథులుగా ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జి అర్చన కుమారి**

**ఖమ్మం టౌన్, జూలై 1 ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలోని టిటిడిసి భవనం నందు నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ప్రైడ్ ఇండియా అవార్డులు చైర్మన్ శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పప్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రైడ్ ఇండియా అవార్డులు ఫంక్షన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జి అర్చన కుమారి,ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్,విశ్వ హిందూ పరిషత్ చైర్మన్ బోనాల రామ కృష్ణ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి అర్చన కుమారి మాట్లాడుతూ...జాతీయ వైద్యుల దినోత్సవం డా.బి.సి.రాయ్ పేరు మీద జరపడం, అలాగే ఉత్తమ సేవలందించిన వైద్యులకు ఆయన పేరు మీద నేషనల్ అవార్డు ఇవ్వటం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.డాక్టర్ లు దేవుళ్ళతో సమానం అని ఈ గౌరవం ఎప్పటికీ నిలవబెట్టుకోవాలని ఆమె తెలియజేశారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్, డాక్టర్




కావ్య,డాక్టర్ స్రవంతి గైనకాలజిస్ట్ లను డా.బి.సి.రాయ్ నేషనల్ అవార్డులను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ,ఆయుష్మాన్ భారత్ ఖమ్మం జిల్లా సి.ఎమ్. ఓ రాజ శేఖర్, డా.గోపి కృష్ణ, శారద కాలేజీ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలి

**కూసుమంచి జూలై 01 ప్రజా జ్యోతి :** 10 ఎకరాలలో వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు నిధులు మంజూరు చేయాలని చేగొమ్మ సొసైటీ పరిధిలోని మెజార్టీ రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రైతుబంధు నిధులను ఎన్ని ఎకరాల వరకు సాగు చేస్తున్న రైతులకు అందించాలన్న ఆలోచన మేరకు, తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తుంది.చేగొమ్మ సొసైటీలో సోమవారం ప్రత్యేక మహాజన సభ సమావేశాన్ని చేగుమ్మ సొసైటీ ప్రత్యేకాధికారి ఎం నీరజ ఆధ్వర్యంలో చైర్మన్ భడేటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు.గత ప్రభుత్వంలో ఒక రైతు పేరున ఎన్ని ఎకరాలు పట్టా ఉన్నప్పటికీ అన్ని ఎకరాలకు రైతుబంధు నిధులు ఖాతాలో ప్రభుత్వం జమ చేసేవారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం రైతుబంధు నిధులపై జరిగిన సమీక్ష సమావేశంలో వ్యవసాయం సాగు చేస్తున్న భూములతో పాటు వెంచర్లు రహదారులు వేసిన స్థలాలకు మరియు నిరుపయోగంగా ఉన్న భూములకు రైతుబంధు నిధులు అందుతున్నాయన్న అభిప్రాయానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజమైన రైతులకు రైతుబంధు నిధులు అందాలన్న ఉద్దేశంతో,ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అందించనున్న రైతు భరోసా పథకం కింద అందించనున్న నిధుల గురించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా చేగొమ్మ సొసైటీ పరిధిలోని రైతులతో ప్రత్యేక మహాజన సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తొలిత సొసైటీ చైర్మన్ భడేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పది ఎకరాల లోపు రైతులతో పాటు కౌలు రైతులకు కూడా రైతుబంధు నిధులు అందించాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న చేగొమ్మ గ్రామానికి చెందిన కొండపర్తి సురేష్ అనే రైతు మాట్లాడుతూ,10 ఎకరాల వరకు సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతు బంధు నిధులు అందించాలని ఆయన సూచించారు.అనంతరం రైతు సమన్వయ కమిటీ మెంబర్ సోమన బోయిన కృష్ణయ్య మాట్లాడుతూ రైతుబంధు నిధులను 10 ఎకరాల లోపు రైతులకు అందించడమే



న్యాయంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశాడు. అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు నిధులు కొడుకు, కోడళ్ళు పట్టించుకోని వయసు మీరిన వారి పేరున భూమి పట్టా ఉండటంవల్ల రైతుబంధు పథకం ద్వారా అందుతున్న నిధులు వారికి కడుపునిండా అన్నం పెడుతున్నా విషయాన్ని ఆయన గుర్తు చేశాడు. అందువల్ల అర్హులైన రైతులకు మాత్రమే రైతుబంధు నిధులు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మాజీ సర్పంచ్ నర్రా సీతారాములు మాట్లాడుతూ అసైన్మెంట్ పట్టా భూములు అని చూడకుండా సాగు చేస్తున్న 10 అది ఎకరాల లోపు రైతులకు రైతుబంధు నిధులు అందించాలని ఆయన సూచించారు.అనంతరం మద్దినేని వెంకన్న అనే రైతు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు బంధు పథకం ద్వారా అందిస్తున్న నిధులు రైతుల పెట్టుబడికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. కానీ ఈ నిధులు అర్హులైన రైతులకు మాత్రమే అందించాలని వెంచర్లు, నాలా కలెక్షన్ ఉన్న భూములకు రహదారులు నిర్మించిన భూములకు రైతుబంధు నిధులు అందించవద్దని పది ఎకరాల లోపు రైతులకు మాత్రమే రైతుబంధు నిధులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశానికి హాజరైనమిగతా మెజార్టీ రైతులు మాట్లాడుతూ, 10 ఎకరాల వరకు సాగు చేస్తున్న రైతులకు రైతుబంధు నిధులు అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి ఎం నీరజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ఎన్ శ్రీదేవి, సీనియర్ ఆడిటర్ ఏ శంకర్, జి కళ్యాణి,ఏడిఏ విజయచంద్ర, ఏవో వాణి, సొసైటీ సీఈఓ రామకృష్ణ, డైరెక్టర్లు బి సామ్య, టి వెంకటేశ్వరరావు, జి ముత్తయ్య, జి గురుస్వామి, ఏ వెంకన్న, కే సుజాత, బి నాగమ్మ,వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## చిన్నారులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం

**ఖమ్మం టౌన్, జూలై 1 ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ చిన్నారులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆశీర్వదించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా లోని వంశీకృష్ణ ఫంక్షన్ హాల్లో సోమవారం అశోక్ నాయక్ కుమార్తె, కుమారుని ఓణీల, పంచకట్టు వేడుక జరిగింది. ఈ వేడుకకు హాజరైన దయాకర్ రెడ్డి చిన్నారులను దీవించి పట్టు వస్త్రాలను



కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు అజ్మీర రామ్మూర్తి నాయక్ , మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామాంధులను కఠినంగా శిక్షించాలి

**మహిళ కాంగ్రెస్ నాయకురాలు పప్పుల నిర్మల**



**కారేపల్లి జులై 1 ప్రజా జ్యోతి:** హైదరాబాద్ ఎల్బీనగర్ లో ఇటీవల అభం శుభం ఎరుగని ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని సింగరేణి మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు పప్పుల నిర్మల డిమాండ్ చేశారు. కారేపల్లి లో సోమవారం ఆమె మాట్లాడుతూ దేశంలో నానాటికి అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, దేశంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అత్యాచారాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. అత్యాచారం చేసిన వారికి కఠినమైన శిక్షలు పడేలా ఐపీసీ సెక్షన్లు తయారు చేయాలని అన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా విచక్షణ రహితంగా బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఆ నరరూప రాక్షసుడిని సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలని, ఆ మానవ మృగానికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఆమే డిమాండ్ చేశారు.

## దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

**కామ్రేడ్స్ గుగులోతు పటేల్**

**ఖమ్మం టౌన్, జులై ప్రజా జ్యోతి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, దొరలను, భూస్వాములను, దోపిడి, వర్గ పాలకులను తరిమికొట్టిన సింహాస్వప్నం దొడ్డి కొమరయ్య అని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి కామ్రేడ్స్ గుగులోతు పటేల్ అన్నారు. ఆనాటి దొరల వెన్నులో వణుకు పుట్టించిన వీర కిషోరం దొడ్డి కొమరయ్య అని పేర్కొన్నారు. తాను ప్రజలకోసం ప్రతిఘటన పోరాటంలో అశువులు బాసిన తొలి అమరా వీరుడు కామ్రేడ్స్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని అన్నారు. స్థానిక ఖమ్మం, బల్లేపల్లి ఇఫ్ట్ జిల్లా ఆఫీసులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం, ప్రజలను, మతం, కులంపేరుతో విద్వేషా రాజకీయాలతో పబ్బం గడు పుతున్నారని పేర్కొన్నారు. ఆకలి సూచిలో దేశం దిగజారి పోతోంటే అంబాని,ఆధాని, ఆస్తులు పెరుగుతున్నాయని ఆవేదన వెక్తం చేసారు. ఆకలి వునంత వరకు మేము మరణాన్ని ప్రేమిస్తాము. మేము మరణించి, ఎర్ర పూలవనంలో పూలై పూస్తం. ఉరి కంబాన్ని ఎగతాళి చేసాం నిప్పు రవ్వల మీద నిదురిస్తాం తిరుగుబాటు పోరాటం అనివార్యం అని దోపిడీ పాలకుల పతనం తథ్యం అని తెలిపారు. ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రం లో జులై 4న జరిగే దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కార్మికలోకాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ నాయకులు బయ్య హనుమంతరావు. దాసు.ఏ.అశోక్, ఎం.రూప్ల, ఎస్.కె పాషా, పి వీరబాబు, జి.వెంకటేశ్వర్లు,టీ.లాజర్, యు.ఇసరల్, బాబు, కొట్టే రాహుల్ తదితరులు పాల్గొన్నారు .





## వైద్యులను సన్మానించిన తెలంగాణ పద్మశాలి సంఘం

ఖమ్మం టౌన్, జులై 1, ప్రజా జ్యోతి: ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి ఆధ్వర్యంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ జానపాటి సురేష్ – ప్రవీణ దంపతులు , డాక్టర్ వేముల రాజకుమార్ దంపతులకు సన్మానం చేశారు. ఖమ్మం నగరంలోని పద్మశాలి ప్రముఖ డాక్టర్స్ అందరిని వారి వారి హాస్పిటల్స్ కు వెళ్లి శాలువాతో సన్మానించుకోవడం జరిగింది. అనంతరం ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ డాక్టర్స్ అందరూ తక్కువ ఖర్చు తో వైద్యం అందించటానికి సహకారం ఇస్తామని వారు మాకు తెలియజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, పెండెం జనార్ధన్, బండారు శ్రీను, తాటి శ్రీనివాసరావు, దుస్స సత్యనారాయణ, పిల్లలమర్రి కొండలరావు, పారుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్, చందా వీరభద్రం, గుడ్ల శీను, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, వై .గురులింగం, కే .సతీష్ , మసను శివ, పంతంగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## మధిరలో ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం

చేస్తున్నాం అని తెలిపారు మధిరలోని యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించడానికి ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ తీసుకువచ్చాము అని తద్వారా పరిశ్రమలు పెట్టుకునే యువతకు జీవనోపాధితోపాటు ప్రభుత్వం నుంచి రాయితీలు ప్రోత్సాహకాలు అందిస్తాం అని ఆయన తెలిపారు ట్రెడిషనల్ వ్యాపారాన్ని పారిశ్రామికరణ చేసి ఉత్పత్తి వినియోగం పెంచడానికి చర్యలు తీసుకుంటాం అని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు ఇందిరా డైరీ ఏర్పాటు కసరత్తు నడుస్తున్నది అనే ఆయన తెలిపారుపాల ఉత్పత్తి ప్యాకింగ్ మార్కెటింగ్ ఇందిరా డైరీ నిర్వహించబోతుంది అని తెలిపారు తద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ప్రజలకు యువతకు ఉద్యోగం ఉపాధి కల్పించడంతోపాటు వారికి ఆర్థిక ప్రగతిని సాధించేందుకు తోడ్పాటు అందిస్తామని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున మధుర నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

## అంగన్వాడిలో శ్రీ మంతాల వేడుక

బోనకల్, జూలై 01, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని చిన్నబిరవల్లి అంగనవాడి -2 సెంటర్ నందు గర్భిణీ మర్సకట్ల రజినికి సోమవారం ఘనంగా శ్రీమంత కార్యక్రమాన్ని అంగన్వాడీ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు ఐసిడిఎస్ సేవలను పౌష్టికాహారం గురించి వారికి వివరించారు. పేద మధ్యతరగతి ప్రజలకు శ్రీమంత కార్యక్రమం అంగన్వాడీ కేంద్రంలో చేయటం ప్రోత్సాహకరంగా ఉంటుందని అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్క లబ్ధిదారులు వినియోగించుకోవాలని పిల్లలను కూడా ఆటపాటలతో విద్యను,ఇంగ్లీష్ మీడియం కూడా అందించే అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని దీనివలన వారికి మానసిక వికాసం కలుగుతుందని 3 నుంచి 5 సంవత్సరాలు వరకు పిల్లలను ప్రైవేటు విద్యా సంస్థలకు పంపడం వలన వారి యొక్క మానసిక



స్థితి చాలా ఆందోళనకరంగా తయారవుతుందని అందుకే కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చింది విద్యార్థికి కనీసం 6 సంవత్సరాలు నిండిన తర్వాతనే ప్రాథమిక పాఠశాలకు పంపాలని నిర్ణయించాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎం మరియమ్మ ఆయా ఎం పద్మ అంగన్వాడి -1 సెంటర్ టీచర్ ఏ నాగలక్ష్మి, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్ లు,గర్భిణీ రజిని తల్లిదండ్రులు,బంధుమిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల కల సాకారం చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం టౌన్, జూలై 1 ప్రజా జ్యోతి: ఖమ్మం నగరంలోని 44 వ డివిజన్ పరిధిలో పైప్ లైన్ కలెక్షన్స్ ఇచ్చి నీటిని విడుదల చేయటం ద్వారా గత 40 ఏళ్ల కల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు వల్ల సాకారం అయిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 500 కుటుంబాలకు తాగునీటి నిమిత్తం పైప్ లైన్ కలెక్షన్స్ ఇచ్చి నీటిని విడుదల చేయటం జరిగిందన్నారు. నేటి నుండి ఇంటింటికీ రోజు తప్పించి రోజు మంచి నీరు వస్తాయని, మహిళల నీళ్ల కష్టాలు పోతాయని జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ ఖమ్మం కాంగ్రెస్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ గారు కమతం రామకృష్ణ గారు మరియు 44వ డివిజన్ మహిళా



నాయకులు, 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన జియో ప్రీపెయిడ్ రీఛార్జ్ ధరలు తగ్గించాలి

**యువజన సమస్యలు తెలుసుకునేందుకు గ్రామ గ్రామాన యువజన సర్వేలు**



ఖమ్మం టౌన్, జూలై 1, ప్రజా జ్యోతి: టెలికం కంపెనీలు పెంచిన 25% ధరలను వెంటనే తగ్గించాలని వినియోగదారులపై ఒకేసారి పది నుంచి 25% చార్జీలు పెంచడం సరైంది కాదని, పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో డివైఎఫ్ఐ మండల నాయకులు నరేష్ అధ్యక్షుడు జరిగిన డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండలం కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికాం సంస్థలు వినియోగదారులపై ఇంత పెద్ద భారం వేయడం సరికాదని, ఇంటర్నెట్ అలవాటు చేయించి ఇప్పుడు ఒకేసారి ప్రజలు దగ్గర ఇంత పెద్ద మొత్తం వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం వెంటనే స్పందించి చార్జీలు తగ్గించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ఈ కమిటీ సమావేశం సందర్భంగా డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పైన, ఆ సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన యువజన సర్వేలు నిర్వహిస్తున్నట్లు, ఈ సర్వేలో వచ్చిన సమస్యల పైన ఆందోళనలు చేయునట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సర్వేలు,సమస్యలపై ఆందోళనలకు కార్యకర్తలు నాయకులు అందరూ గ్రామాల్లోకి వెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 45 పైగా బస్తీలు డివిజన్లో గ్రామాల్లో సర్వేలు నిర్వహించినట్టు వివిధ సమస్యలు వచ్చినట్లు ఆయన సందర్భంగా చెప్పారు. ఖమ్మం రూరల్ మండలంలో కూడా గ్రామ గ్రామాన సర్వే నిర్వహించాలని ఆయన సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నంద్ర ప్రసాద్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, అనీష్, అరవింద్, సోమరాజు,వెంకటేశ్వర్లు,సైదులు, మురళి, ముత్తయ్య, నరసింహారావు, చంటి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# గనుల వేలంపై పోరుబాట

గోదావరిఖని,

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణిపై అనేక కుట్రలు చేస్తున్నది. బొగ్గుబ్లాకులను వేలం వేసి ప్రైవేట్‌కు కట్టబెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో సింగరేణి కార్మిక సంఘాలు కన్నెర్ర జేస్తున్నాయి. ఒక్కసారిగా పోరుబాటలోకి వెళ్లిపోయాయి. బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే దాదాపు 40వేల మంది కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం పొంచి ఉండగా, మెజారిటీ కార్మిక సంఘాలు ఆందోళనలకు సిద్ధమయ్యాయి. గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న ఏఐటీయూసీ ఇప్పటివరకు స్పష్టమైన ప్రణాళిక లేకుండా, తమ వైఖరిని తెలియజేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. మరో జాతీయ కార్మిక సంఘం కాంగ్రెస్‌కు అనుబంధమైన ఐఎన్‌టీయూసీ సైతం వేలానికి వ్యతిరేకమని చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం, ఆ పార్టీ వైఖరి ఎలా ఉంటుందో తెలియకపోవడంతో ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నది. ఇదిలాఉంటే రెండ్రోజుల కింద శ్రీరాంపూర్‌లో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్‌తోపాటు ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ ఇతర సంఘాల ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించి బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చేనెల 3న హైదరాబాద్ సోమాజిగూడలో ప్రెస్‌క్లబ్‌లో కార్మిక సంఘాల నాయకులు, మేధావులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయిస్తామని రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు.

**స్పష్టమైన వైఖరితోనే బీఆర్ఎస్, టీబీజీకేఎస్**


సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని బీఆర్ఎస్ పేర్కొంటున్నది. అధికారంలో ఉన్న పదేండ్లలో సింగరేణి కార్మికుల అనేక హక్కులు కల్పించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కింది. ఆంధ్రా వలసవాదుల కుట్రలో తీవ్రంగా నలిగిపోయిన సంస్థను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లి కోల్ ఇండియాలో లేని అనేక హక్కులు కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కింది. బీఆర్ఎస్ హయాంలో ప్రగతి బాటలో పయనించిన సింగరేణి సంస్థకు సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలం వేయాలనే కుట్రలను సహించేది లేదని తేల్చి చెప్పుతూ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతున్నది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ అనుబంధ సంఘం, సింగరేణి సంస్థలో దశాబ్ద కాలానికిపైగా గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కార్మికుల రక్షణే ధ్యేయంగా ముందు సాగుతామని పేర్కొంటున్నది. ఈ క్రమంలో బొగ్గు బ్లాక్‌లకు వ్యతిరేకంగా కలిసి వచ్చే కార్మిక సంఘాలతో ముందుకు సాగుతామని ప్రకటించింది.

**నేటి నుంచే పోరుబాట**

సింగరేణిని కాపాడుకునేందుకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోరాటానికి సిద్ధమైంది. సోమవారం నుంచి సింగరేణి వ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. 1న గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడంతోపాటు గని అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామని, 3న అన్ని ఏరియాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం, 6న సింగరేణిలోని అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, జీఎంలకు వినతిపత్రాలు అందజేత, 9న గోదావరిఖని పట్టణంలో మహాధర్నా ఉంటుందని, దీనికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సింగరేణి కార్మికులు పెద్దసంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని మిర్యాల రాజిరెడ్డి తెలిపారు.

# డబల్ బెడ్ రూమ్ ల సంగతేంటి..!

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, షాద్ నగర్:** పేద ప్రజలకు గూడు ఇచ్చేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు కేటాయించకుండా ప్రస్తుత పాలకులు కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసం అని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ప్రశ్నించారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాజావరప్రసాద్ మాట్లాడారు. గతంలో మీడియా ప్రకటనలో తాను డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ నిమిత్తం ఈ నెల 6న ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించిన నేపథ్యంలో ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా సంఘాలు ఆయా రాజకీయ ప్రతిపక్ష పార్టీలు అందరితో కలిసి ఒక రౌండ్ టేబుల్ సమావేశం త్వరలోనే ఏర్పాటు చేస్తామని, ఆ సమావేశం అనంతరం రిలే నిరాహార దీక్షలు చేపడతానని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించే క్రమంలో ఆనాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవాకులు చవాకులు పేలిందని ఇప్పుడు తాము ఇళ్లను కట్టి ఇచ్చామని కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు మంచినీటి సౌకర్యం విద్యుత్తు సమకూర్చామని రంగులు కూడా వేశామని మరి ఎందుకు ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పేదలకు ఇండ్లను పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఎంపికైన లబ్ధిదారులపై ఏవైనా అనుమానాలు ఉంటే మళ్లీ వాటిని పున సమీక్షించాలని, అదేవిధంగా లోటుపాట్లు కనిపించి అనర్హులు ఎవరైనా జాబితాలో ఉంటే వారిని వెంటనే తీసివేసి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని రాజవరప్రసాద్ డిమాండ్ చేశారు. ఎంపిక చేసిన జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వాటికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కానీ ఇతర ప్రజాప్రతినిధులు కానీ ఎవరు కేటాయింపులో జోక్యం చేసుకోలేదని చెప్పారు. అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా దాదాపు 1600 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి సుమారు 8 మంది లబ్ధిదారులకు ఇచ్చి జాబితాను ప్రకటించామని తెలిపారు. అయితే ఆ జాబితా ప్రకారం అర్హులకు ఇళ్లను కేటాయించవచ్చని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా అద్దె ఇళ్లలో అత్యధిక డబ్బులు వెచ్చిస్తున్నారని అద్దెలు కట్టలేకపోతున్నారని సామాన్య బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెంటనే బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తే 1600 కుటుంబాలు బాగుపడతాయని సూచించారు. ఇండ్లను ఇవ్వకపోతే ఏడు వేల మందితో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తే ఎలా ఉంటుందో? ఒక్కసారి ఊహించుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సవాల్ విసిరారు. 1600 మంది లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు కూర్చుంటే ఏమవుతుందో బేరీజు వేసుకోవాలని రాజావరప్రసాద్ హెచ్చరించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పేరిట వేలకోట్ల కుంభకోణం చేసిన నాయకులు ఉన్నారని అందులో ఓ మంత్రి కూడా ప్రధాన నిందితుడిగా ఉన్నారని కానీ గత ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు లేకుండా చూసామని అన్నారు. ఎమ్మెల్యే పదవులు శాశ్వతం కాదని మా అంజయ్య తర్వాత శంకరయ్య వచ్చారని ఎవరికి ఈ పదవులు శాశ్వతం కాదని అధికారులు మాత్రం ఎన్నో ఏళ్లుగా సర్వీసులో ఉంటారని వారు పొరపాటు చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత మాత్రం ప్రభుత్వం పై ఉంటుందని అన్నారు. గత పది ఏళ్లలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి 1700 ఇళ్లను కడితే వాటిని పంచడానికి పాలకులకు ఎందుకు బరువెక్కిందని అన్నారు.



## ఘనంగా పదవీ విరమణ మహోత్సవం

**ఖమ్మం టౌన్, జూలై 1 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో సుమారు 40 సంవత్సరాల సుదీర్ఘకాలం సేవలు అందించిన రంగా రంగారావు ఈశ్వరమ్మ దంపతులను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అత్యంత క్రమశిక్షణతో నీతికి నిజాయితీకి నిలువుతమై వృత్తికి అంకితమైన వ్యక్తి రంగా రంగారావు అని కొనియాడారు. అదే విధంగా భర్త విధి నిర్వహణ కొరకు తన వంతు సహకారాన్ని అందించి ఉత్తమ ఇల్లాలై భర్తకు చేదోడు వాదోడుగా నిలిచిన ఈశ్వరమ్మకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం వారు ఘనంగా సన్మానించి వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో వెల్లంపల్లి వెంకట సుబ్బారావు దేవరశెట్టి, నాగ మురళి, త్రైలోక్య.. కోదుమూరు భద్రయ్య బాబురావు. చేదే జనార్ధన్, వేముల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నగర అధ్యక్షులుగా గుమ్మడివల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం టౌన్, జూలై 1 ప్రజా జ్యోతి:** ఆర్యవైశ్య సంఘం ఖమ్మం నగర అధ్యక్షులుగా గుమ్మడివల్లి శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సంఘం పూర్వాధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణ, మాడిశెట్టి మదన్మోహన్, గెల్లా కృష్ణవేణి తదితరులు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

